823) వరాళి

ప॥ పదియారువన్నెల బంగారు కాంతులతోడ। పొదలిన కలశాపుర హనుమంతుడు॥

చ॥ ఎడమ చేతబట్టె నిదివో పండ్లగొల। కుడిచేత రాకాసిగుంపుల గొట్టె।
తొడిబడ నూరుపులతో తూరుపు మొగమైనాడు। పొడవైన కలశాపుర హనుమంతుడు॥

చ॥ తొక్కె అక్షకుమారుని తుంచి యడగాళ్ళ సంది। నిక్కించెను తోక ఎత్తి నింగి మోవను।
చుక్కలు మోవపెరిగి సుతువద్ద వేదాలు। పుక్కిటబెట్టె కలశాపుర హనుమంతుడు॥

చ॥ గట్టి దివ్యాంబరముతో కవచకుండలాలతో। పట్టపు శ్రీవేంకటేశు బంటు తానయె।
అట్టె వాయువునకు అంజనిదేవికిని। పుట్టినాడు కలశాపుర హనుమంతుడు॥